మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :21 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 26-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

## ఆ రెండు అరాచకాలు

### దేశ ప్రజలకు కేస్ స్టడీస్: చంద్రబాబు




అమరావతి: 1975, జూన్ 25 భారత ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన రోజని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అమరావతిలో నిర్వహించిన సంవిధాన్ హత్యా దివాస్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని అనేక విషయాలపై ప్రసంగించారు. భారతదేశంలో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి నేటితో 50 ఏళ్లని చెప్పిన చంద్రబాబు.. ఎమర్జెన్సీని ఒక చీకటి రోజుగా అభివర్ణించారు. మంచి రోజులే కాదు, చీకటి రోజులూ గుర్తు పెట్టుకోవాలని, మంచి, చెడుకు మధ్య వ్యత్యాసం ప్రజలకు తెలియాలని ముఖ్యమంత్రి అన్నారు. అప్పట్లో ప్రధానిగా ఉన్న ఇందిరాగాంధీ

2లో

## విద్యారంగంలో

# భారీగా మార్పులు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(బుధవారం) రాష్ట్ర సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి చర్చించారు. ఈ నేపథ్యంలో అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు ఇచ్చారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని సూచించారు. జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలని నిర్దేశించారు. పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలని ఆదేశించారు. పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.



## రేవంత్‌రెడ్డి నీ ఛాలెంజ్‌ని స్వీకరిస్తా..

# హరీష్‌రావు ప్రతి సవాల్



సిద్దిపేట: బనకచర్ల ప్రాజెక్ట్ గురించి కాంగ్రెస్ పార్టీకి మాట్లాడే నైతిక హక్కు లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. రేవంత్‌రెడ్డి 18 నెలల పాలన చూశాక కాంగ్రెస్ పార్టీ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని చెప్పారు. మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి, కావాలని ప్రజలు అంటున్నారని తెలిపారు. మళ్లీ పదేళ్ల దాకా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా రేవంత్‌రెడ్డి చేశారని అన్నారు. లోకల్ బాడీ ఎన్నికలు ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు మాజీ మంత్రి హరీష్‌రావు. ఈ ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే నిర్వహించడం లేదని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు. ఇవాళ(బుధవారం) సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూత్ కాంగ్రెస్

2లో


## చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటాం:



హైదరాబాద్: జలసౌధలో నీటిపారుదల శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. బనకచర్లతో సహా పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. చట్టపరంగా బనకచర్లను అడ్డుకుంటామని అన్నారు. ఈ నెల(జూన్) 30వ తేదీన ప్రజాభవన్‌లో బనకచర్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పునరుద్ధరణకు ఎన్డీఎస్ఏ కన్సల్టెంట్‌గా వ్యవహరిస్తోందని చెప్పారు. సత్వరమే నాగార్జునసాగర్‌లో పూడిక తీతకు ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. నీటిపారుదల శాఖలో పదోన్నతులు, బదిలీలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్ఎల్‌బీసీ పనులను పునరుద్ధరిస్తామని చెప్పారు. రాష్ట్ర నీటిపారుదల శాఖకు ఇద్దరు సైనికాధికారులని కేటాయించామని తెలిపారు. టన్నెల్ నిర్మాణంలో నిష్ణాతులైన వారి నియామకానికి కసరత్తు చేస్తున్నామని చెప్పుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో పేరుగాంచిన టన్నెల్ నిపుణులు కల్నల్ పరిక్షిత్ మెహారా జులైలో చేరారని తెలిపారు. నీటిపారుదల శాఖ సలహాదారుడిగా జనరల్ హార్పల్ సింగ్‌కు ఆహ్వానం పలుకుతున్నామని చెప్పారు. భారత సైన్యంలో ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా జనరల్ హార్పల్ సింగ్ పనిచేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

## సీబీఎస్ఈ 10వ తరగతి బోర్డు పరీక్షలు

## ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు




న్యూఢిల్లీ: సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 2026 నుంచి సీబీఎస్ఈ 10వ తరగతి పరీక్షలు ఏడాదిలో రెండుసార్లు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. మొదటి విడత పరీక్షలు ఫిబ్రవరిలో ఉంటాయి. ఈ పరీక్షలకు విద్యార్థులంతా తప్పనిసరిగా హాజకావాల్సి ఉంటుంది. ఇక రెండో విడత పరీక్షలు మేలో ఉంటాయి. ఇది ఐచ్ఛికం. తమ పెర్‌ఫారమెన్స్ పెంచుకోవాలని ఆశించే విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఇంటర్నల్ అసెస్‌మెంట్ మాత్రం అకడమిక్ సెషన్‌లో ఒకేసారి ఉంటుంది. సీబీఎస్ఈ ఎగ్జామినేషన్ కంట్రోల్ సంయమ్ భరద్వాజ్

2లో




ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పై మరో నటుడు ధ్వజమెత్తాడు. బాహుబలి సినిమాలో కట్టప్ప పాత్రతో అందరికీ సుపరిచితమైన తమిళ నటుడు సత్యరాజ్(కట్టప్ప) స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. అయితే ఇది సినిమాల విషయంలో కాదు రాజకీయాల విషయంలో. ఇటీవల తమిళనాడు పర్యటనకు వెళ్లిన పవన్ మదురైలో నిర్వహించిన మురుగన్ భక్తుల మానాడు సమావేశంలో ప్రసంగించారు. ఆపై అధికార డీఎంకే పార్టీపై తీవ్ర విమర్శలు చేయడం చర్చనీయాంశం అయింది. నాస్తికులకు ఏ దేవుడినీ నమ్మాల్సిన అవసరం లేదని.. కానీ మన దేశంలో నాస్తికులు హిందువులను ఎంపిక చేసుకుని టార్గెట్ చేస్తున్నారు అంటూ పవన్ కామెంట్స్ చేశారు. దీంతో అక్కడి పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

2లో

## ఇండియా ఏడాదిలోపే మళ్లీ దాడి చేయవచ్చు..

ఇస్లామాబాద్: భారతదేశం మరోసారి పాకిస్థాన్‌పై దాడి చేయవచ్చని నేషనల్ అసెంబ్లీలో పాక్ విపక్ష నేత ఒమర్ అయూబ్ ఖాన్ ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఇటీవల ఆయుధాలను అభివృద్ధి చేసుకుంటూ వెళ్తుండటాన్ని ఆయన ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా మిలటరీ సామర్థ్యంతో పోల్చుకుంటే పాక్ చాలా వెనకబడిందని ప్రధాని షెహబాజ్ షరీఫ్ నాయకత్వంపై విమర్శలు గుప్పించారు. రక్షణ సామర్థ్యాన్ని భారతదేశం విస్తరించుకుంటూ పోతోందని, ఇందువల్ల పాకిస్థాన్ జాతీయ భద్రతకు తీవ్ర ముప్పు ఏర్పడవచ్చని హెచ్చరించారు. భారతదేశం అధునాతన ఆయుధాలు, మందుగుండు సామగ్రిపై దూకుడుగా పెట్టుబడులు పెడుతూ దేశ రక్షణ సామర్థ్యాన్ని అసాధారణ స్థాయికి తీసుకువెళ్తోందని పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నేత ఒమర్ అయూబ్ అన్నారు. ఇదే వేగంతో వ్యవహరించడంలో పాకిస్థాన్ విఫలమవుతోందని, ఇందువల్ల వ్యూహాత్మక అసమతుల్యత కనిపిస్తోందని అన్నారు. భారతదేశ మోడ్రనైజేషన్ డ్రైవ్‌తో పోల్చినప్పుడు పాక్ ఎక్కడా కనిపించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇండియా తమ రక్షణ బడ్జెట్‌ను పెంచుకుంటూ పోతోందని, మిలటరీ ప్రొక్యూర్‌మెంట్ వేగంగా సాగుతుండటం ఇస్లామాబాద్‌లోని పాలసీమేకర్లకు ఆందోళన కలిగిస్తోందని అయూబ్ అన్నారు. ముఖ్యంగా ద్వైపాక్షిక సంబంధాలు ఇబ్బందుల్లో పడటం, సరిహద్దు ప్రాంతీయ అస్థిరత నేపథ్యంలో ఈ ఆందోళనలను మరింత పెంచుతున్నాయని పేర్కొన్నారు. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం దేశ భద్రతా అవసరాలను పట్టించుకునే బదులు బుజ్జగింపు దౌత్యానికి పాల్పడుతోందని విమర్శించారు.

# ఆ రెండు అరాచకాలు దేశ ప్రజలకు కేస్ స్టడీస్: చంద్రబాబు

అత్యవసర పరిస్థితి విధించి దేశంలోని సామాన్య ప్రజల్ని హింసించారని చంద్రబాబు అన్నారు.ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని అలహాబాద్ హైకోర్టు చెప్పిందన్న విషయాన్ని గుర్తు చేసిన చంద్రబాబు.. ఎమర్జెన్సీ తరహాలోనే ఏపీలో గత ప్రభుత్వ పాలన సాగిందన్నారు. దీంతో పవన్ కల్యాణ్, నరేంద్ర మోదీతో కలిసి కూటమిగా ఏర్పడి రాష్ట్రాన్ని కాపాడుకున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ఆడబిడ్డలకు పెళ్లి చేయాలంటే ఐదారు తరాలు చూస్తారని, రాజకీయ నాయకుడిని ఎన్నుకునేటప్పుడు అదే విషయాన్ని ఎందుకు పాటించరు? అని చంద్రబాబు ప్రశ్నించారు. పాలన ఎలా ఉండకూడదో ఎమర్జెన్సీ ఓ కేస్ స్టడీ అయితే, పాలకులు ఎలా ఉండకూడదో జగన్ ఓ కేస్ స్టడీ అని చంద్రబాబు చెప్పారు.చెడు పనులు చేస్తే చరిత్ర హీనులుగా మిగిలిపోతారనటానికి ఎమర్జెన్సీనే ఓ ఉదాహరణ అని చంద్రబాబు అన్నారు. దాడులు, విధ్వంసం, విద్వేషంతో సాగుతున్న పాలనను అంతమొందించేందుకే తాను, పవన్ కల్యాణ్ చేతులు కలిపామని చెప్పారు. విధ్వంసం నుంచి పునర్నిర్మాణం దిశగా వేసిన తొలిడుగుకు ప్రధాని మోదీ సహకరించారని చంద్రబాబు పేర్కొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణకు డా.బి.ఆర్.అంబేద్కర్ అందించిన పదునైన ఆయుధం ఓటు హక్కని తెలిపిన చంద్రబాబు.. మంచి రోజులతోపాటు చీకటి రోజుల్నీ గుర్తుపెట్టుకుంటేనే మంచి-చెడును బేరీజు వేయగలమన్నారు. మంచి చెడుల వ్యత్యాసంపై ప్రజల్ని చైతన్య పరిచేందుకు సంవిధాన్ హత్యా దివాస్ కార్యక్రమానికి మోదీ శ్రీకారం చుట్టారని వెల్లడించారు.

దేశ చరిత్రలో అతిపెద్ద చీకటి దినం జూన్ 25 ఎమర్జెన్సీ విధించిన రోజని చెప్పిన ముఖ్యమంత్రి.. నాడు ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్య హక్కుల్ని కాలరాశారని మండిపడ్డారు. రాజ్యాంగ మూలాలను మర్చిపోకుండా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హితవు పలికారు. నాడు ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ కూలదోస్తే, తిరిగి గద్దెనెక్కటం ప్రజాస్వామ్య విజయమని చంద్రబాబు స్పష్టం చేశారు.

# ద్విచక్ర వాహన దొంగల ముఠా అరెస్ట్.... అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్



**నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి :** నగరంలో పోలీసుల కలుగప్పి వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఘరానా ద్విచక్ర వాహన దొంగల ముఠాను మియాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకుని కటకటాల వెనక్కి నెట్టారు వారి వద్ద నుండి 25 లక్షల విలువ చేసే 15 ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు, ఈ సందర్భంగా బుధవారం మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాదాపూర్ జోన్ అడిషనల్ డిసిపి కేసుకు సంబంధించిన వివరాలనుతెలియజేశారు శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, నల్గొండ వేణు, గంగాధర్లు ఒక ముఠాగా ఏర్పడి దొంగతనాలకు పాల్పడుతూ ఉంటారు చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పిన ఈ నలుగురు తమ విలాసవంతమైన జీవితాలకు సరిపడా డబ్బు సంపాదించటానికి ద్విచక్ర వాహన దొంగతనాలను ఎంచుకున్నారు మద్యానికి



బానిసలైన ఈ నలుగురు సభ్యుల ముఠా నగరంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో తాళం వేయని ద్విచక్ర వాహనాలను టార్గెట్ చేస్తూ దొంగతనాలకు పాల్పడుతుంటారని వాటిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తక్కువ ధరకు అమ్మి ఆ డబ్బులతో జలసాలు చేస్తుంటారని నగరంలోని బేగంపేట్ కెపిహెచ్బి చందానగర్ మాదాపూర్ మియాపూర్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడ్డారు ఈ నెల పదవ తారీకు మియాపూర్ పరిధిలోని ఆర్టీసీ కాలనీలో ఓ బైక్ చోరి పై వచ్చిన ఫిర్యాదు మేరకు మియాపూర్ పోలీసులు నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టి ఈ నలుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాల చిట్టా బయటపడింది వరుస ద్విచక్ర వాహన దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను చాకచక్యంగా పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మియాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ను డిఐ రమేష్ నాయుడును క్రైమ్ సిబ్బందిని డీసీపీ ఉదయ్ కుమార్ మియాపూర్ ఎసిపి శ్రీనివాస్ కుమార్ అభినందించారు.

# ఘనంగ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు






**నమస్తే హైదరాబాద్ (కూ కట్పల్లి):** కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు , శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి జన్మదిన వేడుకలు జగద్గిరిగుట్ట , పాపిరెడ్డి నగర్ లోని తన కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు , కార్మిక నాయకులు , కార్మికులు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హజరయ్యారు. రవి జన్మదినం సందర్భంగా ప్రత్యేకంగా పలువురు బొకేలతో, శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసి జ్ఞాపికలను అందజేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా మూసాపేట్ మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్,పగడాల బాబు రావు, దీన బంద్ కాలనీ ప్రెసిడెంట్ మహేందర్ నాయక్, జిల్లా గోపాల్, మల్లేష్,పాండు గౌడ్, తుకారాం,ఇనుగంటి రాజు, శ్రీనివాస్, అరుణ్,ఎజాజ్, నరేష్ , మీడియా మిత్రులతో పాటు అనిల్ , సుదర్శన్ , జగన్ , మనోజ్ శ్రీనివాస్ చారి, అభిమానులు, పలువురు రాజకీయ నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు రవి కి జన్మదిన శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు రవి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం,సమస్యల పరిష్కారం కోసం అలుపెరగకుండా కృషి చేస్తానన్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ తను అందరికీ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. పీఎఫ్ , ఈఎస్ఐ పని ప్రదేశాల్లో కార్మికులు రావలసిన మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తూనే ఉంటానని చెప్పారు. ఏ ఒక కార్మికునికి అన్యాయం జరిగిన తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్మికుల పరిరక్షణ ధ్యేయంగా గత 12 సంవత్సరాలుగా పనిచేస్తున్నట్లు చెప్పారు. కార్మికుల కుటుంబాల వెన్నంటే తము ఉంటామని స్పష్టం చేశారు. తన పుట్టినరోజు సందర్భంగా వివిధ ప్రాంతాలలోని అనాద , వృద్ధాశ్రమాలలో అన్నదానం , నిత్యావసర సరుకులు , పండ్లు పంపిణీ చేసిన నాయకులకు, కార్మికులకు నేతలకు , అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# రేవంత్‌రెడ్డి నీ ఛాలెంజ్‌ని స్వీకరిస్తా.. హరీష్‌రావు ప్రతి సవాల్

నాయకుడు పట్లోళ్ల ప్రశాంత్ పాటిల్ బీఆర్ఎస్‌లో చేరారు. ప్రశాంత్ పాటిల్‌కి హరీష్‌రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. హరీష్‌రావు వెంట ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మీడియాతో మాట్లాడారు. అబద్ధాల్లో సీఎం రేవంత్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పోటీపడుతున్నారని ఎద్దేవా చేశారు మాజీ మంత్రి హరీష్‌రావు.సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ బహిరంగ చర్చకు పోదామని అంటున్నారని.. ఎక్కడికి రమ్మంటారో చెప్పాలని.. తాను సిద్ధమని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రతి సవాల్ విసిరారు. ఏ టీవీలో కూర్చుందామో, ఎక్కడ మాట్లాడుదామో చెప్పు తాను రెడీ... రేవంత్‌రెడ్డి వస్తారో, మహేష్ కుమార్ గౌడ్ వస్తారో చెప్పాలని ప్రతి సవాల్ చేశారు. అసెంబ్లీ నిర్వహించడం చేతగాక రేవంత్‌రెడ్డి పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారం రోజులకు మించి అసెంబ్లీ నడిపే పరిస్థితి లేదని చెప్పుకొచ్చారు. మళ్లీ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచేది కేసీఆర్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్‌రెడ్డి ఐదేళ్లు పూర్తిగా అధికారంలో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ఈ ఎన్నికల కోసం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. అందరం కలసి ఐక్యతతో ముందుకు పోతేనే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు సాధ్యమని హరీష్‌రావు పేర్కొన్నారు.

# సీబీఎస్ఈ 10వ తరగతి బోర్డు పరీక్షలు ఇక నుంచి ఏడాదికి రెండుసార్లు

మాట్లాడుతూ.. పరీక్షల ఫస్ట్ ఫేజ్ ఫిబ్రవరిలోనూ, రెండో ఫేజ్ మేలోను ఉంటాయన్నారు. ఏప్రిల్, జూన్‌లో ఫలితాలు వెలువడతాయని తెలిపారు. ఫస్ట్ ఫేజ్‌కు విద్యార్థులు తప్పనిసరిగా హాజరుకావాలని, రెండో ఫేజ్ వారివారి ఇష్టమని చెప్పుకొచ్చారు. విద్యార్థులు సైన్స్, మేథమెటిక్స్, సోషల్ సైన్స్, లాంగ్వేజ్‌లలో మూడు సబ్జెక్టులను ఎంచుకుని బెటర్‌మెంట్ కోసం రాసుకోవచ్చని వెల్లడించారు.చలి ఎక్కువగా ఉండే (వింటర్ బౌండ్) స్కూళ్లలోని పదో తరగతి విద్యార్థులకు ఏదో ఒక ఫేజ్‌లో పరీక్షలు రాసే అవకాశం కల్పిస్తున్నారు. సీబీఎస్ఈ గత ఫిబ్రవరిలో ఈ పరీక్షలకు సంబంధించిన ముసాయిదా నిబంధనలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచింది.

# తమిళులు తెలివైనవారు.. మీ ఆటలు సాగవు పవన్ కల్యాణ్

ముఖ్యంగా దేవుడి పేరుతో తమిళనాడులో పవన్ కల్యాణ్ రాజకీయాలు చేస్తే ఊరుకోమంటూ తాజాగా సత్యరాజ్ హెచ్చరించారు. వీసీకే పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. మతం పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తే ఇక్కడ కుదరదన్నారు. పెరియార్ సిద్ధాంతాలను నమ్మే మమ్మల్ని ఎవరూ మోసం చేయలేరని, మీరు పాల్గొన్న సభతో మమ్మల్ని మోసం చేశారు అనుకుంటే అది మీ తెలివి తక్కువ తనమే అని, తమిళ ప్రజలు తెలివైనవారని ఇక్కడ మీ ఆటలు అసలు సాగవంటూ పవన్ కల్యాణ్ ను సత్యరాజ్ విమర్శించారు. ఇదిలా ఉంటే.. పవన్ కల్యాణ్ రాబోవు చిత్రం హరిహర వీరమల్లు చిత్రంలో సత్యరాజ్ కీలక పాత్రలో నటించడం గమనార్హం.

# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు గుడ్ న్యూస్..

ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ డేటా ప్రకారం.. 2025 జనవరి నుంచి ఏప్రిల్ వరకు %ణూ% 57.47 శాతానికి కి చేరింది. దీంతో, 2025 రెండో అర్ధభాగంలో డీఏ 3 శాతానికి పైగా పెరగవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. 7వ వేతన సంఘం ప్రకారం, ఈ పెంపు 3 శాతం పెరగవచ్చు . అయితే, ఈ ప్రకటనకు ఇంకా రెండు నెలలు మిగిలి ఉన్నందున, ఈ నెల గణాంకాలను కూడా ఇందులో చేర్చవచ్చని అధికారులు భావిస్తున్నారుకేబినెట్ ఆమోదం అవసరం.. తాజాగా సవరించిన డీఏ పెంపును అమలు చేయడానికి కేంద్ర కేబినెట్ ఆమోదం అవసరం ఉంటుంది. సాధారణంగా జూలై చివరి వారం నాటికి ఆర్థిక శాఖ గణాంకాలను సమీక్షించి, కేబినెట్‌కు నివేదికను పంపుతుంది. తర్వాత మంత్రివర్గం దానికి ఆమోదం తెలిపి అధికారికంగా ప్రకటిస్తుంది. ఈ ప్రకటన తర్వాత నెలల వారిగా బకాయిలు కూడా చెల్లించబడతాయి. అయితే ప్రభుత్వం ఏడాదికి రెండుసార్లు డీఏలను పెంచుతుంది. మొదటిగా జనవరిలో డీఏ పెంపు ప్రకటన చేసి.. ఈ ప్రకటనకు సంబంధించిన డీఏలను మార్చి-ఏప్రిల్‌లో చెల్లిస్తుంది. రెండోసారి జూలైలో డీఏలను ప్రకటించింది, రెండు-మూడు నెలలు తర్వాత వాటిని చెల్లిస్తుంది. అయితే రెండో సారి ప్రకటన తర్వాత బకాయిల మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుంది.ప్రాథమిక జీతం విలీన విధానం%ౌ అయితే ఒక్కసారి డీఏ మొత్తం 50 శాతాన్ని దాటితే, దానిని ప్రభుత్వం ప్రాథమిక జీతంలో విలీనం చేస్తుంది. అయితే, ప్రస్తుత డీఏ 57.47% ఉన్నప్పటికీ, ఇది విలీనం కాలేదు. ఇది సాధారణంగా కొత్త వేతన సంఘం (%ఖూఎ జశీఎఎఱంంఱశీఅ%) వచ్చినపుడు, డీఏను సున్నాగా మార్చి కొత్త ప్రాథమిక జీతంగా విలీనం చేస్తారు. మొత్తంగా, కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లు డీఏ పెంపుపై ఆశలు పెట్టుకోవచ్చు. అధికారిక ప్రకటన కోసం జూలై చివరి వారం లేదా సెప్టెంబర్ మొదటివారాన్ని వేచి చూడాల్సిందే.



# నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

**ఘట్కేసర్ జూన్ 25(నమస్తే హైదరాబాద్)**మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో గురువారం (26.06.25) ఘట్కేసర్ ఏ ఈ యశ్వంత్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 13.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, అంకుశాపూర్ విలేజ్. అంకుశాపూర్, అవుసాపూర్ అగ్రికల్చర్ ఏరియా. మధ్యాహ్నం 14.00 నుండి 17.00 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, మాదారం విలేజ్, అగ్రికల్చర్ ఏరియా. పోచారం మున్సిపల్ పరిధిలో గురువారం (26.06.25) పోచారం ఏఈ ప్రదీప్ తెలిపిన ప్రకారం ఉదయం10.00 నుండి 1300 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, కాలనీ ఇన్ కొర్రెముల విలేజ్, వెంకటాపూర్ విలేజ్, మక్త విలేజ్, 2 బిహెచ్కె, బాలాజీ నగర్, సాడా తల్లి గూడా, సుప్రభాత టౌన్షిప్, ఓయూ కాలనీ, కొర్రంల ఎక్స్ రోడ్. మధ్యాహ్నం 1430 నుండి 1730 వరకు విద్యుత్ అంతరాయ ప్రాంతాలు, సింగపూర్ టౌన్షిప్ బ్లాక్ డి2, డి3, డి4, సి1, సి2, సి3, ఏ 24 టు ఏ 35 బ్లాక్. విద్యుత్ అంతరాయం కి చింతిస్తూ, ప్రజలు సహకరించగలరు.

# బోయిన్పల్లిలో పర్యటించిన ఎంపీ ఈటెల రాజేందర్

**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి)**
మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరి నగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో కలిసి కాలనీలోని సమస్యలను పరిశీలించారు. ముఖ్యంగా రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సదుపాయాల లోపం, తాగునీటి కొరత, రాత్రి సమయంలో ఆకతాయిల అవాంఛనీయ ప్రవర్తన వంటి సమస్యలపై ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.
ఈటల రాజేందర్ సమస్యల పట్ల సానుభూతితో స్పందిస్తూ, తగిన చర్యలు తీసుకునే విధంగా అధికారులకు సూచనలు ఇస్తానన్నరు. ప్రజల సమస్యల పరిష్కారానికి బీజేపీ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. స్థానిక నాయకులు,


కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వినిపించారు.

# ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించిన మున్సిపల్ సిబ్బంది



**కాజీపేట, జూన్ 25( నమస్తే హైదరాబాద్)** ఎమ్మెల్యే ఆదేశాలతో స్పందించి ప్రభుత్వ పాఠశాల, సోషల్ వెల్ఫేర్ పరిసర ప్రాంతాలను మున్సిపల్ సిబ్బంది శుభ్రం చేశారు. పాఠశాలలో సమస్యలు తెలుసుకొనుటకు మంగళవారం ఎమ్మెల్యే నాగరాజు మడికొండ ప్రభుత్వ పాఠశాల, సోషల్ వెల్ఫేర్ హాస్టల్లో సందర్శించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తెలిపిన సమస్యలపై ఎమ్మెల్యే నాగరాజు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది బుధవారం సమస్యలపై స్పందించి పాఠశాల ఆవరణలో నీరు నిలవకుండా, చెత్తాచెదరం లేకుండా శుభ్రం చేశారు. విద్యార్థుల సమస్యలపై తక్షేమ స్పందించిన ఎమ్మెల్యే నాగరాజుకు విద్యార్థులు, స్థానిక స్థానికులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు





**నమస్తే హైదరాబాద్ :** ఈరోజు వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు గ్రామంలో రైతు భరోసా సంబరాలు.వరంగల్ జిల్లా యూత్ నాయకుడు బిర్రు రాజు మరియు గ్రామ ప్రజలు రైతన్నలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో,తెలంగాణ ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు,చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతు భరోసా సంబరాలు చేయడం జరుగుతుంది.9 రోజుల్లో 9వేలకోట్ల పైచిలుకు రైతు భరోసా కింద రైతుల ఖాతాల్లో జమ చేశాం.మొత్తం ఒక కోటి నలభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట పదకొండు ఎకరాలకు రైతు భరోసా నిధులు జమ చేశారు.రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశాం.తెలంగాణలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు జరుగుతుంది ఈనెల 16 న రైతు భరోసా నిధులు విడుదల ప్రారంభించాం 24 న పూర్తి చేయడం జరిగిందని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల దిలీప్,ఇల్లంద మార్కెట్ డైరెక్టర్ మల్యాల దేవేందర్, వర్ధన్నపేట నియోజకవర్గం సంస్కృతిక అధ్యక్షులు బిర్రు సురేందర్ ఇందిరమ్మ కమిటీ నెంబర్లు బిర్రు చంద్రయ్య బిర్రు యాకయ్య సోమల కుమార్ మరుపట్ల ప్రశాంత్ శ్రీపాది శ్రీను గిరగోని యాదగిరి జన్నపురెడ్డి సంపత్ రెడ్డి బిర్రు భాస్కర్ బిర్రు అశోక్ ఆరెల్లి నాగరాజు బిర్రు చందర్ ఎలాబోయినా వీరయ్య బోడపట్ల కుమార్స్వామి మేకల రాములు బిర్రు రమేష్ బిర్రు మధు రాములు బిర్రు చంద్రయ్య ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు గ్రామ రైతన్నలు పాల్గొన్నారు

# జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్):** జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిహొగత కొద్ది రోజుల క్రితం కాలుకు గాయమై హైదరాబాద్ యశోదహొఆస్పత్రిలో చికిత్స చేసుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న పల్లా రాజేశ్వర్ రెడ్డిని వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు లేతాకుల రఘుపతి రెడ్డి,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్ కలిసి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# రేషన్ దారులకు డీలర్లు సక్రమైన మార్గంలో రేషన్ పంపిణి చేయాలి

## డీలర్ల సమావేశంలో పలు సూచనలు అందచేసిన తహసీల్దార్

**నమస్తే హైదరాబాద్ :** తనకల్లు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నూతన తహసిల్దార్ షాబుద్దీన్ అధ్యక్షతన బుధవారం డీలర్ల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. తహసిల్దార్ మాట్లాడుతూ రేషన్ పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం నిర్ణయించిన సమయాల్లో కచ్చితంగా డీలర్ అందుబాటులో ఉండి ప్రజలకు రేషన్ పంపిణీ చేయాలని, అదేవిధంగా వికలాంగులకు, 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులను గుర్తించి వారి ఇంటి వద్దకే రేషన్ పంపిణీ చేయవలసిందిగా డీలర్లకు పలు సూచనలు సలహాలు అందజేయడం జరిగింది, అంతేకాకుండా డీలర్లు ప్రతి ఇంటిదగ్గర స్టాక్ బోర్డ్ ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా అందుబాటులో లేకుండా ప్రజలను ఇబ్బంది పెట్టినట్లయితే ప్రభుత్వం తీసుకునే చర్యలకు బాధితులు అవుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం డీలర్లు అందరూ నూతనంగా మండలానికి విచ్చేసిన తహసిల్దార్ కు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో తహసిల్దార్ షాబుద్దీన్, ఆర్ ఎస్ డి టి మల్లికార్జున, సి ఎస్ డి టి వెంకటరెడ్డి, నూతన ఆర్ఐ అశోక్ కుమార్, మరియు డీలర్లు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తనకల్లు జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది

**నమస్తే హైదరాబాద్ :** అంతర్జాతీయ మాదకద్రవ్యల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా తనకల్లు ప్రోహిబిషన్ ఎక్సజ్ వారు స్థానిక జూనియర్ కళాశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వక్తలు మాట్లాడుతూ నేటి యువత మాదకద్రవ్యల సేవనం వలన సమాజంలో కలుగుతున్న దుష్పరిణామాలు, వారికి వస్తున్న సమస్యలు, వ్యాసనాలకు బానిస అయినవారు వాటి నుండి విముక్తి ఎలా పొందలో మరియు మాదకద్రవ్యల చట్టాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లొ క్రింది వారు పాల్గొనడం జరిగింది. మారుతి రావు, ప్రోహిబిషన్ ఎక్సజ్ ఇన్స్పెక్టర్,జీలనీ బాషా మరియు తిప్పేస్వామి, ప్రోహిబిషన్ ఎక్సజ్ సబ్ ఇన్స్పెక్టర్స్,తనకల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్,చెన్నకేశవ ప్రసాద్, లెక్చరర్స్ శ్రీమతి ప్రమీల, ప్రభాకర్, బైరెడ్డి మరియు ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణ రెడ్డి పాల్గొన్నారు.

## ఉదయం పది దాటిన తెరుచుకొని సచివాలయం తలుపులు




**నమస్తే హైదరాబాద్ :** ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం పుచ్చకాయలపల్లి సచివాలయం లో బుధవారం రోజు 10 గంటలు దాటిన కూడా సచివాలయ తలుపులు తెరుచుకోవడం లేదు సిబ్బంది సమయపాలన పాటించడం లేదు మా ఇష్టమొచ్చిన టైమ్ కి మేము వస్తామని కొంతమంది అధికారుల నిర్లక్ష్యం ఉద్యగుల రాకకోసం జనం పడిగాపులు కాస్తున్నారు. గంటలకొద్దీ ఆలస్యంగా కార్యాలయాలకు తాపీగా వస్తూ విధి నిర్వహణలో మమ అనిపించుకుంటూ పోతున్నారు. వివిధ సేవల కోసం సచివాలయాలకు వెళ్తున్న ప్రజలకు తాళాలు కూడా తీయకుండా తలుపులు వేసి ఉండడం కనిపిస్తుంది. దీంతో ఉద్యోగుల రాక కోసం ప్రజలు సచివాలయాల వద్ద గంటలకొద్దీ పడిగాపులు కాయాల్సి వస్తుంది. పై అధికారులు చర్యలు తీసుకొని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సచివాలయం దగ్గరకి వచ్చిన కొందరు చుట్టు ప్రక్కల గ్రామ ప్రజలు కోరుతున్నారు.....

## పెద్దలు ఘన్ సైదా మృతి బాధాకరం కొమ్మాలపాటి





**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు గ్రామంలోని ముస్లిం మైనార్టీ సీనియర్ నాయకులు పెద్దలు ఘన్ సైదా మృతి బాధాకరమని పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ బుధవారం అన్నారు ఈ సందర్భంగా ఆయన ఘన్ సైదా ఇంటికి వెళ్లి ఆయన భౌతికాయానికి నివాళి అర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఆ భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కొమ్మాలపాటి కోరారు ఆయన వెంట మండల తెదేపా నాయకులు రమేష్, బెల్లంకొండ గోపాలరావు ,మాజీ ఎంపీటీసీ ముంతాజ్, జాఫర్, మస్తాన్ షరీఫ్, మద్దినేని సత్యనారాయణ తదితరులు ఉన్నారు

## ఏపీయూడబ్ల్యూజే నాయకులు శ్రీనివాసరెడ్డి, ఐవి సుబ్బారావులను కలిసిన జర్నలిస్టులు







**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర 36వ మహాసభలు ఒంగోలు కన్వెన్ష న్ హాల్ కంచర్ల రామయ్య ప్రాంగణంలో బుధవారం జరిగాయి. ఈ సందర్భంగా ఇండియన్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావులను కందుకూరు ఏరియా జర్నలిస్టులు కామేపల్లి రమణయ్య, బి ప్రసాద్ రావు, కంచర్ల మల్లికార్జున రావు, గుర్రం ఆదినారాయణ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సభలలో ఏపీయు డబ్ల్యూజే సీనియర్ నాయకులు కొల్లూరి హరిబాబు, ఉప్పుటూరి మాధవరావు, జర్నలిస్టుల మిత్రులు నవులూరి సుధీర్, చంద్ర, కృష్ణ, ఆనంద్ , నాగభూషణం, హుస్సేన్ తదితరులుమర్యాదపూర్వకంగా కలిసారు.

## గర్భిణీ మహిళలకు ,ఫుడ్ బాస్కెట్ సరుకులు పంపిణీ

**నమస్తే హైదరాబాద్ :** . టి. నాగ బ్రహ్మం, వరల్డ్ విజన్ ఇండియా ఏడిపి ఆధ్వర్యంలో రెండు అర్బన్ హెల్త్ సెంటర్స్ లో ఎనిమియా, సివియర్ కాంప్లికేషన్స్ తో బాధపడుతున్న 30 మంది గర్భిణులకు ఫుడ్ బాస్కెట్ సరుకులను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమానికి బుధవారం హాజరయ్యారు. డిప్యూటీ డి ఎమ్ హెచ్ ఓపద్మజ ,మెడికల్ ఆఫీసర్స్ స్టెల్లా కారుణ్య ,బ్యూల గ్రేస్ గపి హెచ్ ఏన్ పద్మావతి

ఈ కార్యక్రమంలో డిప్యూటీఎమ్ హెచ్ ఓ పద్మజ మాట్లాడుతూ గర్భవతి మహిళలు గర్భం దాల్చిన నాటినుండి పోషక విలువలు గల సమతుల్యత వుండే ఆహారం తినడం ఆరోగ్యనికి మంచిదని అదే విధముగా రోజుకో కోడిగుడ్డు పాలు,ఆకు కూరలు ,తినడం వలన రక్త హీనత ,ఐరెన్ లోపం లేకుండా వారి యొక్క ఆరోగ్యం మెరుగుపడి సుఖప్రసవం జరుగుతుందని, ప్రతి గర్భిణీ స్త్రీ తప్పకుండా తమ పనులు తాము చేస్తూ ఉంటే వ్యాయమం గా వారియొక్క శరీర కండరాలు ఎముకలు ఆరోగ్యం గా వుంటారని సేఫ్ డెలివరీ అవుతారని తెలియజేశారు .

వరల్డ్ విజన్ సంస్థ పోషక విలువలు కలిగిన 10 రకాల సరుకులు గర్భిణీ స్త్రీలకు అందించడం హర్షించదగ్గ విషయం అని ఈ లాంటి మంచి కార్యక్రమాలు చేస్తున్న వరల్డ్ వారికి మా డిపార్ట్మెంట్ తరుపున ఎప్పుడు సహాయ సహకారాలు వుంటాయని తెలియజేశారు.






ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది ,, వరల్డ్ విజన్ ప్రోగ్రాం ఆఫీసర్ కె యెషయా, స్టాఫ్,ఆశా వర్కర్స్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## మంత్రులు రామా నాయుడు, నారాయణ లను కలిసిన కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి





**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, రాష్ట్ర మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ లను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విజయవాడ లోని వారి కార్యాలయాల్లో బుధవారం కలిశారు. కావలి పట్టణ నడిబొడ్డున మాగుంట పార్వతమ్మ ట్రంక్ రోడ్డు పై ఏర్పాటు చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాపు జాతి ఆణిముత్యం వంగవీటి మోహన రంగా కాంశ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జులై 2వ తేదీన జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొనవలసినదిగా ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి, కావలి కాపు నేతలు, రంగా అభిమానులు మంత్రులను ఆహ్వానించారు. తప్పక విచ్చేస్తానని మంత్రులుఆయనకు హామీ ఇచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని పలు సమస్యలను మంత్రులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, దేవరకొండ శ్రీను, ఆళ్ల శ్రీను, ఇస్కా విక్రం రెడ్డి, జనసేన నాయకుడు సిద్దు, కాపు నేతలు, రంగా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



## వైసిపి రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం

**నమస్తే హైదరాబాద్ :** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కందుకూరు నియోజకవర్గం ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.

## 36వఏపీయూడబ్ల్యూజే మహాసభలు




నమస్తే హైదరాబాద్ : ,విష్ణు ప్రియ కన్వెన్షన్ లో ఆంధ్రప్రదేశ్ యూనియన్ అఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏర్పాటుచేసిన రాష్ట్ర 36వ మహాసభలు కంచర్ల రామయ్య ప్రాంగణంలో బుధవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు , సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలబాల వీరాంజనేయ స్వామి , విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ , ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి , ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయకుమార్ , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి , పర్చూరు శాసనసభ్యులుఏలూరి సాంబశివరావు , దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి, ఏపీయూడబ్ల్జే రాష్ట్ర అధ్యక్షులు ఐ.వి సుబ్బారావు , మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య , ఇండియా జర్నలిస్ట్ అధ్యక్షులుశ్రీనివాస రెడ్డి , ఏపీయూడబ్ల్జే రాష్ట్ర నాయకులు చందు జనార్దన్

## కందుకూరులో కంచర్ల రామయ్యకు మంత్రి గొట్టిపాటి నివాళులు..!



నమస్తే హైదరాబాద్ : ఉమ్మడి ప్రకాశం జిల్లాలో విద్యారంగానికి కంచర్ల రామయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కొనియాడారు. ఇటీవల కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ అధినేత, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రికంచర్ల రామయ్య పరమపదించారు. ఈ మేరకు బుధవారం మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాజంనేయస్వామి, ఎమ్మెల్యేలు ఇంటూరి నాగేశ్వరరావు, అశోక్ రెడ్డి, మారిటైమ్ బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య తదితరులు ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ని పరామార్శించారు. ఈ సందర్భంగా కంచర్ల రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంచర్ల రామయ్య విద్యా రంగానికి అందించిన సేవలను నేతలు స్మరించుకున్నారు.ఎమ్మెల్సీ శ్రీకాంత్ కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చొరవతో. ఆగింది గొడవ సాగింది పడవ.



నమస్తే హైదరాబాద్ : బాపట్ల జిల్లా బాపట్ల మండలం విజయలక్ష్మి పురం ప్రాంతంలో గత వారం రోజులుగా మత్స్యకారులు ఆందోళన చేస్తున్న రీతిగా అక్కడ ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించి ఆ ప్రాంతంలో రిసార్ట్స్ హొటల్ కట్టాలని ప్రయత్నిస్తుండగా ఇక్కడ ఉన్నటువంటి మత్స్యకారులకు వారి జీవనోపాధికి సంబంధించిన పడవలను అక్కడ నిలుపుటకు కొన్ని సంవత్సరాలుగా వారు అక్కడ నివాసం ఉంటుండగా అక్కడ వస్తున్నటువంటి కాలువను పూడ్చడం జరిగింది దానితో మత్స్యకారులు ఆందోళనకు దిగారు బాపట్ల జిల్లా జే వెంకట మురళి కలుగజేసుకొని వారు కేటాయించిన ఆ స్థలాన్ని వారికి ఇవ్వాలని ప్రకటించారు. ఆ మాటతో అక్కడి మత్స్యకారులు కలెక్టర్ కి ధన్యవాదములు తెలిపారు మరియు మీడియా మిత్రులకు కూడా ధన్యవాదములు తెలిపారు.

## ఘన్ సైదా కి నివాళి అర్పించిన ఎమ్మెల్యే కన్నా



నమస్తే హైదరాబాద్ : కన్నా పెదకూరపాడు రాజకీయాలలో ఉండగా ఒకప్పుడు పెద్దకూరపాడు నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలలో రాజకీయ చక్రం తిప్పిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన్ సైదా బుధవారం మృతి చెందారు విషయం తెలుసుకున్న సత్తనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఘన్ సైదా భౌతికాయానికి పూలమాలలతో నివాళి అర్పించి వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఆయన ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూరాలని కన్నా కోరుకున్నారు వారి వెంట ముస్లిం మైనారిటీ నాయకులు అనీఫ్ తదితరులు ఉన్నారు

## జీవితానికి హాయ్ చెప్పండి మత్తు పదార్థాలకు నో చెప్పండి సిడిపిఓ ఝాన్సీ పిలుపు



నమస్తే హైదరాబాద్ : వేటపాలెం: పీఎం ముక్తి భారత్ పిలుపు మేరకు మండలంలోని బి బి హెచ్ జూనియర్ కాలేజీ, జడ్పీ గర్ల్స్ హై స్కూల్, దేశాయిపేట జడ్పీ హైస్కూల్లో బుధవారం మత్తు పదార్థాలు వాడకూడదని , వాటి వల్ల కలిగే అనర్థాలనుతెలియజేస్తూ వేటపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ డి ఝాన్సీ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగాన్ని నిర్మూలించేందుకు ప్రభుత్వ ప్రయత్నాలకు మద్దతుగా ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మత్తు రహిత, ఆరోగ్యవంతమైన, బలమైన భారత్ నిర్మించేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జీవితానికి హాయ్ చెప్పండి – మత్తు పదార్థాలకు నో చెప్పండి అని విద్యార్థిని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు ఆత్మగౌరవంతో, బాధ్యతతో, నిజాయితీతో జీవించేందుకు కట్టుబడి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్ బి.బాలసుబ్రహ్మణ్యం, ప్రధానోపాధ్యాయురాలు డి సరోజినీ, బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ సభ్యులు బట్టమోహన్రావు, హై స్కూల్ ఇన్చార్జి సుబ్బారావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సజ్జ పుష్పవల్లి, ఫిజికల్ డైరెక్టర్లు బి బాబాయ్ శెట్టి, దేవ బిక్షం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఆరిఫ్ ఉద్దీన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి.. మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు






నమస్తే హైదరాబాద్ : ప్రముఖ కాంగ్రెస్ వాది, ముస్లిం మైనార్టి నాయకులు షేక్ ఆరిఫుద్దీన్ మరణానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబానికి ఓదార్పు కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నా అని ఒంగోలు మున్సిపల్ మాజీ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. ఆరిఫ్ ఉద్దీన్ నేను గత 35 సంవత్సరాలుగా మంచి మిత్రులమని యువజన కాంగ్రెస్ నుంచి రాజకీయాల్లో క్రియాశీలకంగా ఇరువురం కలిసి పనిచేశామని ఆయన మరణం తనకి బాధను మిగిలించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందరితో కలివిడిగా ఉండి తను నవ్వుతూ అందరిని నవ్వించేవాడని ముస్లిం మైనార్టీలోనే కాక అన్ని వర్గాల ప్రజల ఆత్మీయతను చూరగొన్నవాడు ఆరిఫ్ అని అన్నారు.ఆరిఫ్ గృహమునందు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. ఆరిఫ్ కుమారున్ని, కుటుంబాన్ని ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు .భగవంతుడు ఆరిఫ్ ఆత్మకు శాంతి కలగచేస్తాడని అన్నారు. మంత్రి శ్రీనివాస్ వెంట ఆరిఫ్ మృతదేహాన్ని సందర్శించిన వారిలో ప్రముఖ సీనియర్ న్యాయవాది ముప్పవరపు.కిషోర్, మాజీ కౌన్సిలర్లు దండే శ్రీనివాసరావు, గేరా.మనోహర్, అంజి బాబు తదితరులు ఉన్నారు.

## 75 తాళ్లూరు గ్రామంలో పట్టపగలే వీధిలైట్లు



నమస్తే హైదరాబాద్ : పెదకూరపాడు మండలం 75 తాళ్లూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో పట్టపగలే వీధి లైట్లు దర్శనమిస్తున్నాయి అధికారులు ఆపకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు అంటున్నారు అధికారులు ఎంత నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారో ఈ దృశ్యం తెలియజేస్తుంది

## అనారోగ్య కారణంగా వృద్ధురాలు మృతి

నేమస్తే హైదరాబాద్ : :అనంతపురం :జిల్లా పెద్దవడుగూరు. మండలం చిన్నవడుగూరు గ్రామంలో వృద్ధురాలు గూళ్యం లక్ష్మీదేవి అనారోగ్య కారణంగా అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ నందు మరణించింది. ఈ విషయాన్ని పెద్దవడుగూరు మండల నాయకుడు చిన్నవడుగూరు కె.దివాకర్ రెడ్డి అందుబాటులో లేనందున వారి తండ్రి కె. నారాయణ రెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించారు. తదుపరి కార్యక్రమాలకు గాను కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేయడం జరిగింది.

## చీరాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల జిల్లా స్థాయి కార్యకర్తలతో సమావేశం





నమస్తే హైదరాబాద్ : చీరాల: బుధవారం బాపట్ల జిల్లా చీరాలలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమార్తె కాంగ్రెస్ పార్టీ %్రాజజ% అధ్యక్షురాలు వైయస్ షర్మిల రాష్ట్రంలోని అన్ని జిల్లాల పర్యటన లో భాగంగా చీరాల మాజీ శాసనసభ్యుడు ఆమంచి కృష్ణమోహన్ నాయకత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు ర్యాలీలో భాగంగా చీరాలలోని ముంతా వారి సెంటర్ నుండి బైక్ ర్యాలీతో ముక్కోణం పార్కు వద్ద గల డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ విగ్రహానికి పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల మరియు ఆమంచి కృష్ణమోహన్ మొదటగా పూలమాలలతో నివాళులు అర్పించి తదుపరి రాజీవ్ గాంధీ విగ్రహానికి అనంతరం చీరాల పట్టణ మధ్యలో ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కూడా భారీ సంఖ్యలో కార్యకర్తలతో బయలుదేరి వెళ్లి పూలమాలతో నివాళులు అర్పించి అనంతరం పద్మశాలి కళ్యాణ మండపం నందు %్రాజజ% అధ్యక్షురాలు వైయస్ షర్మిల జిల్లాస్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా బుధవారం చీరాలలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు జరిగింది ఈ సమావేశంలో ఇప్పుడున్న టిడిపి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తయిన విభజన హామీలను సూపర్ సిక్స్ హామీలను కూడా సరిగా నెరవేర్చలేదని అన్నారు గడిచిన 11 సంవత్సరాలుగా బీజేపీ ప్రభుత్వం కూడా ఇదే పనితీరులో ఉంది అన్నారు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే ఆమంచి కృష్ణమోహన్ నాయకత్వంలో చీరాలలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆమె పేర్కొన్నారు రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితేనే ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తుందని షర్మిల తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు వేలాదిమందిగా పాల్గొన్నారు

## ఎన్నికల కమిటీ పరిశీలకురాలుగా గురజాల వెళ్లిన గంగినేని లీలావతి :

నమస్తే హైదరాబాద్ : తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ( మంగళగిరి) వారి ఆదేశానుసారం గురజాల నియోజకవర్గం లోని పిడుగురాళ్ల పట్టణానికి తెలుగుదేశం పార్టీ ఎన్నికల కమిటీ పరిశీలకు రాలుగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు తో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి ఎన్నికల కమిటీ పరిశీలకులు జగదీష్ గురజాల పట్టణ కమిటీ పరిశీలకులు వేపూరి నాగేశ్వరరావు వీరితో కలసి పార్టీ అంతర్గత విషయాలు చర్చిస్తున్న పల్నాడు జిల్లా పెదకూరపాడు మండలం లింగంగుంట్ల గ్రామానికి చెందిన లీలావతి గంగినేని, రాష్ట్ర అంగన్వాడి, మరియు డ్వాక్రా విభాగం ప్రధాన కార్యదర్శి



## పందిళ్ళపల్లి హైస్కూల్ కు బ్రాండ్ ఇమేజ్ తీసుకువచ్చిన ఉపాధ్యాయులకు ఘనమైన వీడ్కోలు





నమస్తే హైదరాబాద్ : పందిళ్ళపల్లి: జిల్లా పరిషత్ హైస్కూల్, పందిళ్ళపల్లి లో 2017 నుండి 2025 వరకు 8 సంవత్సరములు పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసి, ఈ సంవత్సరం 596 మార్కులతో రాష్ట్రంలో తృతీయ స్థానం, బాపట్ల జిల్లా ప్రథమ స్థానం, 13 ఐటి సీట్స్ సాధించి, రాష్ట్రవ్యాప్తంగా పందిళ్ళపల్లి హైస్కూల్ కు ఒక బ్రాండ్ ఇమేజ్ తీసుకువచ్చి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి, ప్రస్తుతం పని చేస్తున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఘనంగా విద్యార్థుల సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పందిళ్ళపల్లి హైస్కూల్ పిల్లల తల్లిదండ్రులు చేనేత, వివిధ వృత్తుల పై ఆధారపడి కష్టపడి జీవిస్తూ, పేదవారైనప్పటికీ, విద్య పట్ల ఆసక్తి కలిగి, తమ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని బాగా ప్రోత్సహిస్తారని తెలిసి ఈ పాఠశాలకు ప్రధానోపాధ్యాయులుగా రావడం జరిగిందని, అప్పటినుండి పిల్లలు మంచి మార్కులు సాధిస్తూ, నేషనల్ మీన్స్ కం మెరిట్ టాలెంట్ టెస్ట్ లో జిల్లాలోనే అత్యధిక సీట్లు సాధించేవారిని, వివిధ పోటీలలో జిల్లాస్థాయిలో ప్రథమ, ద్వితీయస్థానాలు సాధించేవారని, అయితే 2017 లో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు మొదటిసారిగా పదవ తరగతి ఆంగ్ల మీడియాన్ని ప్రవేశ పెట్టడమే కాకుండా, 2017-18 విద్యా సంవత్సరంలో ఆరుగురు 10/10 జిపిఏ సాధించడంలో, ఐదు ట్రిబుల్ ఐటీ సీట్లు, ఒకరు సీఏ, సీఎంఏ కోర్సు కి సెలెక్ట్ కావడం, అలా ప్రతి సంవత్సరం 5, 6, 7, 10 ట్రిబుల్ ఐటి సీట్స్ సాధించడం, 2022 -23 విద్యా సంవత్సరంలో 591 మార్కులతో దంతం విష్ణు ప్రియ బాపట్ల జిల్లా ప్రథమ స్థానం సాధించడంలో, ట్రిబుల్ ఐటీ హైదరాబాదులో సీటు సాధించడంలో, ఈ సంవత్సరం పందిళ్ళపల్లి హైస్కూల్ విద్యార్థిని సజ్జా దివ్యశ్రీ 596 మార్కులు సాధించడం, 13 మంది ట్రిబుల్ ఐటి సీట్స్ సాధించి రాష్ట్రవ్యాప్తంగా ప్రభంజనం సృష్టించడం లో, ఈ విధంగా పందిళ్ళపల్లి హైస్కూలు కు రాష్ట్రవ్యాప్తంగా ఒక బ్రాండ్ ఇమేజ్ తీసుకురావడంలో మరియు జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా నేను సెలెక్ట్ కావడంలో ప్రధాన భూమిక పోషించడంలో కృషిచేసిన ఉమ్మిటి వేణుగోపాలరావు, వి ఎల్ నరసింహం, మెడబలిమి శేఖరరావు, కటకం నారాయణ, గుంటూరు శివ శంకర్, నాగరాజు, వై రత్నం మాస్టారులను ఘనంగా సన్మానించడం నాకు చాలా ఆనందంగా ఉందని, అంతేకాకుండా విజయవర్ధన్ రాజు, స్టెల్లా మేడం, సాయి సత్యనారాయణ, బుద్ధి మోహన్ రావు, లలితా పరమేశ్వరి, సిహెచ్ భవాని, బుద్ధి ప్రసన్నాంజనేయులు, చైతన్య, బత్తుల నీలిమ, పీడీలు కర్ణ నాగేశ్వరరావు, తోట వెంకటేశ్వరరావు మొదలగువారు ఈ 8 సంవత్సరాలలో పిల్లలను విద్యాపరంగా, క్రీడా పరంగా, మంచి పౌరులుగా తీర్చిదిద్దడంలో పాలుపంచుకున్నారని తెలియజేశారు. ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరంలో ఎఫ్ఏసి ప్రధానోపాధ్యాయులు గా పనిచేసిన మెడబలిమి శేఖర రావు 596 మార్కులు సాధించడమే కాకుండా, 13 ట్రిబుల్ ఐటీ సీట్లు సాధించడంలో కృషిచేసి, బదిలీపై ప్రధానోపాధ్యాయులుగా వచ్చిన నాకు, మరియు మా నూతన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలిచారని, భవిష్యత్తులో పందిళ్ళపల్లి హైస్కూల్ కు మరింత పేరు ప్రఖ్యాతలు తేవడంలో, విద్యార్థులకు మంచి విద్య అందించడంలో, ఉత్తమ పౌరులుగా తయారు చేయడంలో కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ చెరుకూరి రాంబాబు, భారతి, స్కూల్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఊటుకూరు శ్రీమన్నారాయణ, సెక్రటరీ రొండా దశరమిరెడ్డి, జాయింట్ సెక్రెటరీ కడెం రాముడు, ఆర్ వి బ్రహ్మయ్య , సుబ్బారావు, బండ్ల శ్రీనివాసరావు, పాఠశాల ప్రస్తుత ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

## కార్యకర్తలకు అందుబాటులో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





నమస్తే హైదరాబాద్ : నియోజకవర్గ కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు మరియు కార్యకర్తలకు బుధవారం అందుబాటులో ఉన్నారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా నియోజవర్గం నుండి వచ్చిన పలు రకాల సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు బాధితుల సమస్యలు పరిష్కరించారు

## రఘుకుల తిలక రారా పాటతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన గాయకులు కొండలు స్వామి లాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి ఒక్కరికీ పై ఉంది....



నమస్తే హైదరాబాద్ : రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు బాపట్ల ప్రాంతంలో ఒక సాధారణ ఆటో డ్రైవర్ గా జీవితాన్ని ప్రారంభించి సాహిత్య రంగం పై తనకున్న మక్కువతో కఠోరమైన దీక్షను బూని సాదారణ గాయకునిగా తన ప్రయాణం మొదలు పెట్టి ఈరోజున రఘుకుల తిలక రారా పాటతో ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యాన్ని పొంది తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా విస్తరింపజేసిన సుప్రసిద్ధ గాయకులు పసుపులేటి కొండలు స్వామిని మాజీ సైనికుల ఆధ్వర్యంలో సన్మానించుకోవటం సంతోష దాయకం అని రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు తెలియ జేశారు. రఘుకుల తిలక రారా పాటతో ప్రపంచ దృష్టిని ఆకర్షించిన గాయకులు కొండలు స్వామి లాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉంటుంది అని రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర పిలుపునిచ్చారు. ప్రతిభావంతులైన కొండలు స్వామి లాంటి వ్యక్తులను ప్రభుత్వాలు కూడా ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతా


## ప్రయాణంలో ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోగొట్టుకున్న విద్యార్థి



నమస్తే హైదరాబాద్ : పల్నాడు జిల్లా గురజాల మండలం మాడుగుల గ్రామానికి చెందిన గనిపల్లి ప్రసన్న కుమార్ అనే విద్యార్థి ధ్వితీయ సంవత్సరం పూర్తి చేసి అనంతరం పై చదువుల కోసం గురజాల నుండి గుంటూరు వెళ్తూ ఏపీయస్ ఆర్టీసీ బస్ లో ప్రయాణిస్తుండగా తన ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ పోయినవి. దయచేసి ఎవరికైనా సర్టిఫికెట్స్ దొరికితే తెలియజేయగలరు. విద్యార్థి మొబైల్ నెంబర్ 7842109539

## పామిడి పట్టణ వాలంటీర్ల విభాగ కమిటీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన నాగ శివ





**నమస్తే హైదరాబాద్ :** అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని పామిడి మండలం వాలంటీర్లు విభాగ కమిటీ ప్రెసిడెంట్ గా నాగ శివ నీ వైయస్సార్సీపి పార్టీ నియమించినట్లు ఒక ప్రకటనలో విడుదల చేసింది పార్టీ కార్యకలాపాలను సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా ప్రచారం చేయడంలో విశేషంగా పని చేసే ఉద్దేశంతో ఈ బాధ్యతను ఆయనకు అప్పగించినట్లు తెలుస్తుంది. నాగ శివ మాట్లాడుతూ తనను ఈ పదవికి ఎంపిక చేసిన వైయస్సార్సీపి పార్టీకి అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రత్యేకంగా తన ఎన్నికకు సహకరించిన వైయస్సార్సీపి గుంతకల్లు మాజీ శాసనసభ్యులు వెంకట్రామిరెడ్డి మరియు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి అలాగే పామిడి పట్టణ కన్వీనర్ నాగూరు ఈశ్వర్ రెడ్డి కి ఆయన ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రవీణ్ కి బుద్ధుడు ప్రతిమ బహుకరించిన విన్నకోట సాంబశివరావు



**నమస్తే హైదరాబాద్ :** పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గ అమరావతి మండల ప్రధాన నాయకులు విన్నకోట సాంబశివరావు నియోజకవర్గం శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ కి బుద్ధుడు ప్రతిమ బహుకరించారు అమరావతి రాజధాని కి సూచికగా ఈ ప్రతిమ తెలియజేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు తన మీద అభిమానంతో బహుకరించిన అమరావతి మండలం విన్నకోట మిత్ర బృందానికి కృతజ్ఞతలు తెలిపారు

## వాహనాల తనిఖీ చేసిన వేటపాలెం ఎస్ఐ జనార్ధన్





**నమస్తే హైదరాబాద్ :** వేటపాలెం: మండల కేంద్రంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద బుధవారం వేటపాలెం ఎస్ఐ జనార్ధన్ వాహన తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు, వాహన సంబంధిత ధ్రువపత్రాలను పరిశీలించడం జరిగింది అన్నారు. రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా పాటించాలన్నారు. వాహన సంబంధిత సరైన ధృవపత్రాలు లేకుంటే వారికి చలానా విధించ బడునని హెచ్చరించారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం చేయటానికి పోలీస్ స్టేషన్ కు 112 బైక్ కేటాయించడం జరిగిందని తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో ఇరుకైన వీధుల్లో అత్యవసర పరిస్థితుల్లో చేరుకోవడానికి ఈ బైక్ ఎంతో ఉపయోగం అన్నారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## కాశిపాడు తమ్మవరం గ్రామాలలో పొలం పిలుస్తుంది






**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు మండలం కాశీపాడు, తమ్మవరం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు మండల వ్యవసాయ అధికారి డి క్రిష్ణయ్య పాల్గొని మాట్లాడుతూ ప్రత్తి, మిరప, కంది,పసుపు పంటలలో పంట కాలం మధ్యలో వేరు కుళ్ళడు ఆశించకుండా ట్రైకోడెర్మా విరిడి ఎకరాకు 2-4 కిలోలు, 10 కిలోల వేప పిండి, 90 కిలోల మాగిన పశువుల ఎరువు కలిపి సరిపడా తేమ ఉండేలా నీడలో 15 రోజుల వరకు ఉంచి పైరు మొదటి దశలో తేమ ఉండేలా చూసుకొని ఎదబెట్టు కోవాలని సూచించినారు. మిరప పంటకు ముందుగా పి ఎం డి ఎస్ 30 రకాల విత్తనాలు (అపరాలు, నూనె గింజలు,చిరు దాన్యాలు, ఆకు కూరలు, కూరగాయల, దుంపజాతి, తీగ జాతి కూరగాయల విత్తనాలు ) సరిపడా పదునులో చల్లి 40-45 రోజుల దశలో భూమిలో కలియదదున్నుట వలన వివిధ పంట వేరు వ్యవస్థలో స్రావాల వలన భిన్న రకాల సూక్ష్మ జీవులు వృద్ధి చెంది తదుపరి వేసే ముఖ్య పంటకు నేల అనువుగా తయారగును అని తెలిపారు 3 సీజన్ లలో పి ఎం డి ఎస్ కిట్ విత్తనాలు విత్తిన రసాయన ఎరువులు తగ్గుట తో పాటుగా ఆరోగ్య కర పంట దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు విత్తనాలు కొనుగోలు చేయునపుడు పాటించ వలసిన మెలకువలు, స్థానిక అనుకూల పంట రకాలు ఎంచుకొని అదీకృత డీలర్ల వద్ద కొనుగోలు చేసి బిల్లు పొందాలని బిల్లులో పంట, రకం, లాట్ నంబర్, తేది, డీలర్ సంతకం, రైతు సంతకం ఉండేలా చూసుకొని పంట నాటిన తర్వాత బిల్లు, కాళీ విత్తన సంచులు పంట కాలము వరకు భద్ర పరచుకోవాలని సూచించినారు. పంట సాగు చేయు కౌలు దారులు గ్రామ రైతు సేవా కేంద్ర సిబ్బంది ద్వారా పంట సాగు దారు హక్కు పత్రాలకు దరఖాస్తు చేసుకొని గ్రామ రెవెన్యూ అధికారి వారి ద్వారా పంట సాగుదారు హక్కు పత్రాలు పొందవలసిందిగా రైతు సోదరులను కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ సిబ్బంది సాయి ప్రసన్న కుమార్ ఆయా గ్రామ రైతులు పాలుగోన్నారు

## చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఒకరికి జైలు శిక్ష

### ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్టిస్ కె. భవ్య



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రంలో తాను తీసుకున్న అప్పు కింద చెల్లని చెక్కు ఇచ్చిన కేసులో ఒకరికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ కోదాడ ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ తీర్పు వెలువరించారు.

ఈ సంఘటన కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.

కోదాడ కు చెందిన శ్రీరామ్ కృష్ణ అనే వ్యక్తి నుండి ఉల్లెందుల శంకర్ అనే వ్యక్తి తన అవసరాల నిమిత్తం డబ్బు అప్పుగా తీసుకున్నాడు. ఆ అప్పు తిరిగి చెల్లించాలని కృష్ణ కోరగా పట్టించుకొని శంకర్ చివరకు 3లక్షల 50 వేల రూపాయలకు చెక్కు ఇచ్చాడు.

ఆ చెక్కు బ్యాంక్ లో చెల్లకకపోవడం తో కృష్ణ కోర్టు ను ఆశ్రయించాడు.

ఈ కేసును విచారించిన ప్రిన్సిపల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కె. భవ్య బుధవారం తీర్పు వెలువరించారు. ఇచ్చిన చెక్కు తాలూకా 3లక్షల 50 వేలు కృష్ణ కు ఇవ్వాలని, చెల్లని చెక్కు ఇచ్చినందుకు 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో కృష్ణ తరుపున సీనియర్ న్యాయవాది దేవబత్తిని నాగార్జున రావు తన వాదనలు వినిపించారు.

## కిడ్నీ మార్పిడి ముఠా అరెస్ట్



కోదాడ లో కిడ్నీ రాకెట్ కలకలం

కిడ్నీ రాకెట్ లో అరుగురి నిందితుల అరెస్ట్

ఏడు సెల్ ఫోన్ లు,ఆరు నకిలీ రబ్బర్ స్టాంప్ లు,ఒక ఇంక్ పాడ్ స్వాధీనం

**నమస్తే హైదరాబాద్ :** కోదాడలో కిడ్నీ రాకెట్ ముఠా అరెస్ట్ కలవరం సృష్టిస్తోంది. కిడ్నీ అవసరం ఉన్న వారి దగ్గర నుండి డబ్బులు దండుకుంటూ కిడ్నీ రాకెట్ నడుపుతున్నారు. అందుకోసం తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టిస్తున్నారు. కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలపై సమగ్ర విచారణ జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తాయి అని డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణం లోని డిఎస్పి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు తెలుపుతూ నిందితులు విజయవాడ, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన కడుపూరి తాతారావు(40), కొండం రమాదేవి(32), బొందిలి పృద్వీరాజు(39), కొడాలి బాబూరావు(54), కందుకూరి విష్ణు(24), మహమ్మద్ సర్దార్(36) ఇంకా నలుగురు మొత్తం పది మంది నిందితులు ఒక ముఠాగా ఏర్పడి విజయవాడ లో గల కిడ్నీ డయాలసిస్ సెంటర్ల చుట్టూ తిరుగుతూ కిడ్నీ భాదితులతో పరిచయం పెంచుకొని కిడ్నీ మార్పిడి చికిత్స చేయిస్తామని బాదితుల దగ్గర పెద్ద మొత్తములో డబ్బు తీసుకొని, కిడ్నీ మార్పిడి చికిత్స కు అవసరమైన క్లియరెన్స్ సర్టిఫికెట్ లు ఫోర్జరీ సంతకాలతో తయారు చేసి, బ్లడ్ శాంపిల్స్ మార్చి, డి ఎన్ ఏ కలిసే విధముగా రిపోర్ట్ తెప్పించుకొని, ఆపరేషన్ కు బాదితుణ్ణి, కిడ్నీ డోనార్ ను తయారు చేసి, హాస్పిటల్ లో ఆపరేషన్ ఫీజు కట్టకుండా వెళ్ళిపోయి అట్టి డబ్బులు మొత్తం అందరూ కలిసి పంచుకుంటారు.

ఈ విధముగా 2024 డిసెంబర్ నెలలో కోదాడ పట్టణంలోని శ్రీరంగాపురం కి చెందిన సత్తూరి నరేష్ కు విజయవాడ లో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడానికి, అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసి, వారి స్టాంపులను గుంటూరు లో తయారు చేయించి, క్లియరెన్స్ సర్టిఫికెట్ లపై వేసి, 22 లక్షల రూపాయలు తీసుకొని, హాస్పిటల్ లో ఆపరేషన్ చేసే సమయములో డాక్టర్ కు డబ్బులు ఇవ్వకుండా పారిపోయినారు. ఇప్పటి వరకు మొత్తం 10 మందికి కిడ్నీ మార్పిడి చికిత్స చట్ట విరుద్ధముగా చేసినారు.

ఇట్టి కేసులో బుధవారం ఉదయం 8 గంటల సమయములో ఆరుగురి నిందితులను పట్టుబడి చేయడ మైనది. ఇంకా నలుగురు పరారీలో ఉన్నారు. ఇట్టి కేసును సీసీయస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ కె. శివ శంకర్ ఆధ్వర్యములో ఎస్ఐ. బి. సుధీర్ కుమార్ మరియు సిబ్బంది ఇట్టి కేసు లో కీలకంగా వ్యవహారించారు.

వారిని కోదాడ డి.ఎస్పి యం. శ్రీధర్ రెడ్డి అభినందించడం జరిగినది.

# సినిమా



## కన్నప్ప విజయం కోసం జ్యోతిర్లింగాల ప్రదక్షణ చేస్తున్న మంచు విష్ణు..

కన్నప్ప సినిమా సక్సెస్ కోసం హీరో మంచు విష్ణు ప్రసిద్ధ జ్యోతిర్లింగాల ప్రదక్షణ చేస్తున్నారు. అందులో భాగంగానే ద్వాదశ జ్యోతిర్లింగాలలో ప్రముఖమైన శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ముందుగా రాజగోపురం దగ్గరికి వచ్చిన హీరో మంచు విష్ణు ని ఆలయ మర్యాదలతో అధికారులు వేద పండితులు స్వాగతం పలికారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. స్వామివారికి అభిషేకము అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించుకున్నారు. వేదమంత్రాలతో వేద పండితులు మంచు విష్ణు ను ఆశీర్వదించారు. భారీ బడ్జెట్ తో మంచు ఫ్యామిలీ కన్నప్ప సినిమా తీసిన సంగతి తెలిసిందే. ఈ సినిమా ఈనెల 27న విడుదల కానుంది. సినిమా సక్సెస్ కోరుకుంటూ మంచు విష్ణు జ్యోతిర్లింగాల యాత్ర చేస్తున్నారు. 12వ యాత్రలో భాగంగా ఈరోజు శ్రీశైలం దర్శనం చేసుకున్నారు. ప్రేక్షకులు కన్నప్ప సినిమా సక్సెస్ కి సహకరించాలని ఆశించారు. గత కొంతకాలంగా మంచు ఫ్యామిలీలో కుటుంబ ఘర్షణలు, వివాదాలు, ఆస్తుల పంపకాల మధ్య మనస్పర్థలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కన్నప్ప సినిమా ఈ నెల 27న విడుదల కానుంది. ఈ చిత్రం హిందూ పురాణాల్లోని శివ భక్తుడైన కన్నప్ప జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతుంది. ఇప్పటికే రెబల్ స్టార్ కృష్ణం రాజు కన్నప్ప సినిమా చేసి సంచలన విజయాన్ని అందుకున్నారు. ఇప్పుడు మంచు విష్ణు మరోసారి కన్నప్ప సినిమాతో పేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు, 'మహాభారతం' కు దర్శకత్వం వహించి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు ముఖేష్. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లపై డాక్టర్ మోహన్ బాబు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కన్నప్ప పాన్-ఇండియా స్థాయిలో ఐదు భాషల్లో (తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం) విడుదల కానుంది.



## ప్రతి రోజూ అలోవెరా జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో తెలుసా..?



కలబందలో అపారమైన పోషకాలు, యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు (%ూ, జ, జు%), ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. జీర్ణక్రియ మెరుగుపరచడం నుండి రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడం వరకు అనేక విధాలుగా ఇది ఉపయోగపడుతుంది. పోషకాహార నిపుణులు చెప్పిన దాని ప్రకారం.. కలబంద రసంలో ఉండే మంటను తగ్గించే (యాంటీ ఇన్‌ఫ్లమేటరీ) గుణాలు శరీరంలోని మంటను గణనీయంగా తగ్గిస్తాయి. ఇది శరీరం రక్షణ వ్యవస్థను సమతుల్యం చేసి వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది.


కలబందలో ఉండే బీటా కెరోటిన్, విటమిన్ సి, విటమిన్ ఇ వంటి యాంటీఆక్సిడెంట్లు శరీరాన్ని హానికరమైన ఫ్రీ రాడికల్స్ నుండి కాపాడతాయి. వీటితో పాటు కలబందలో ఉండే సహజ విటమిన్లు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో తోడ్పడతాయి. పోషకాహార నిపుణులు సూచించిన విధంగా.. రోజుకు 50 మిల్లీలీటర్ల నుండి 120 మిల్లీలీటర్ల వరకు కలబంద రసం తాగవచ్చు. కొన్ని ప్రాథమిక పరిశోధనల ప్రకారం.. ఇది రక్తంలో షుగర్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడే అవకాశం ఉంది. కలబంద రసం తాగడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గ్యాస్, మలబద్ధకం, పుల్లని తేన్పులు వంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాకుండా ఇది నోటి లోపల ఉండే గాయాలపై కూడా ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీని మంటను తగ్గించే గుణాల వల్ల పళ్ల మధ్య నరాల ఆరోగ్యానికి ఇది ఉపయోగపడుతుంది. కలబందలో ఉండే ప్రోటీయోలిటిక్ ఎంజైమ్స్ జుట్టు మూలాలను బలంగా చేసి కొత్త జుట్టు పెరగడానికి సహాయపడతాయి. ఇది తలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది, జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. కొత్త జుట్టు రావడానికి ఇది ఒక సహజ పరిష్కారం. కేవలం చర్మానికి మాత్రమే కాదు.. కలబంద మీ జీర్ణక్రియ, రోగనిరోధక వ్యవస్థ, రక్తంలో షుగర్ నియంత్రణ, జుట్టు ఆరోగ్యం వంటి అనేక విషయాల్లో సహాయపడుతుంది. రోజూ దీన్ని తీసుకోవడం ద్వారా మీరు ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అయితే ఎంత మోతాదులో తాగాలి, మీకు సరిపోతుందా లేదా అనే విషయాలపై నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.

## ఇక ఎలక్ట్రిక్ విమానాలు కూడా వచ్చేస్తున్నాయ్.. ఛార్జ్ కేవలం రూ.694 మాత్రమే!



ప్రపంచంలో స్థిరమైన, సరసమైన విమానయానం వైపు అమెరికా ఒక పెద్ద అడుగు వేసింది. మొదటిసారిగా పూర్తిగా ఎలక్ట్రిక్ విమానంలో నలుగురు ప్రయాణికులను 130 కిలోమీటర్లు విజయవంతంగా రవాణా చేసింది. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఈ ప్రయాణ ఖర్చు కేవలం రూ. 694 (%వి%8) మాత్రమేనని తెలిపింది. ఈ చారిత్రాత్మక విమానాన్ని బీటా టెక్నాలజీస్‌కు చెందిన అలియా %జశ%300 విమానం నిర్వహించింది. ఇది తూర్పు హాంప్టన్ నుండి న్యూయార్క్‌లోని %జీఖీఖ% విమానాశ్రయానికి కేవలం 30 నిమిషాల్లో ప్రయాణాన్ని కవర్ చేసింది. అమెరికా చరిత్రలోనే కాకుండా న్యూయార్క్ పోర్ట్ అథారిటీ చరిత్రలో కూడా ఎలక్ట్రిక్ విమానం ప్రయాణికులను విమానంలో తీసుకెళ్లడం ఇదే తొలిసారి. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, అదే ప్రయాణం హెలికాప్టర్‌లో జరిగితే, ఇంధన ధర మాత్రమే రూ. 13,000 (%వి%160) కంటే ఎక్కువగా ఉండేదని తెలుస్తోంది. బీటా టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో అయిన కైల్ క్లార్క్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ విమానాన్ని ఛార్జ్ చేసి ఇక్కడ ఎగరడానికి కేవలం %వి%8 (రూ. 694) మాత్రమే ఖర్చయింది. అయితే, పైలట్, విమానానికి అదనపు ఖర్చు ఉంటుంది. కానీ ప్రాథమికంగా ఇది సాంప్రదాయ విమానాల కంటే చాలా చౌకగా ఉంటుందని అన్నారు. ఈ విమానం చౌకగా ఉండటమే కాకుండా పూర్తిగా ప్రశాంతంగా కూడా ఉంది. సాంప్రదాయ విమానం లాగా పెద్ద ఇంజిన్ శబ్దం, మండే ఇంధన వాసన ఉండదు. దీని కారణంగా ప్రయాణికులు విమానంలో ప్రయాణించేటప్పుడు ఒకరితో ఒకరు హాయిగా మాట్లాడుకోగలిగారు. ఈ లక్షణం వ్యాపార ప్రయాణాలకు, రోజువారీ ప్రయాణికుల భవిష్యత్తులో పెద్ద మార్పుగా ఉండనుంది. వెర్మోంట్‌కు చెందిన బీటా టెక్నాలజీస్ 2017 నుండి ఎలక్ట్రిక్ ఏవియేషన్ టెక్నాలజీపై పనిచేస్తోంది. కంపెనీ ఇటీవల %వి%318 మిలియన్ల (సుమారు రూ. 2,656 కోట్లు) నిధులను సేకరించింది. తద్వారా దాని విమానాల ఉత్పత్తి, వాణిజ్య ప్రయోగాన్ని వేగవంతం చేయవచ్చు. 300 అని పిలువబడే ఈ విమానం సాంప్రదాయ టేకాఫ్, ల్యాండింగ్ మోడల్ ఈ సంవత్సరం చివరి నాటికి %ఖూ% ఏవియేషన్ రెగ్యులేటర్ %ఖీూూ% నుండి సర్టిఫికేషన్ పొందే అవకాశం ఉంది. ఈ విమానం ఒకే ఛార్జ్‌లో 250 నాటికల్ మైళ్లు (సుమారు 463 కిలోమీటర్లు) దూరాన్ని కవర్ చేయగలదు. ఈ సామర్థ్యం చిన్న నగరాలు, అంతర్-నగర మార్గాలకు మెరుగైన ఎంపికగా చేస్తుంది.

## టీమిండియాను ఓడించి రివేంజ్ తీర్చుకున్నాడుగా



లీడ్స్ టెస్ట్ మ్యాచ్‌లో భారత్‌పై చారిత్రాత్మక విజయం నమోదు చేయడం ద్వారా ఇంగ్లాండ్ ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో ఉంది. 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన ఇంగ్లీష్ జట్టు బ్యాట్స్‌ర్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి మ్యాచ్ చివరి రోజున ఐదు వికెట్ల తేడాతో అద్భుతమైన విజయాన్ని నమోదు చేశారు. ఈ విజయంలో ఇంగ్లాండ్ ఓపెనర్లు కీలకమైన పాత్ర పోషించారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఓపెనర్లు ఇద్దరూ కలిసి మొదటి వికెట్‌కు 188 పరుగుల భాగస్వామ్యాన్ని సాధించి జట్టు విజయానికి పునాది వేశారు. ఈ బ్యాట్స్‌మెన్‌లలో ఒకరైన బెన్ డకెట్ సెంచరీ చేశాడు. దీంతో ఇంగ్లండ్ విజయం చాలా సులభం అయ్యింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025 మెగా వేలంలో బెన్ డకెట్‌ను ఏ జట్టు కొనుగోలు చేయలేదు. కానీ.. తరువాత అతన్ని%ఙూూ%లో ఆడటానికి పిలిచారు. దీనికి అతడు నిరాకరించాడు. చివరికి ఇప్పుడు టీమిండియాకు చేదు అనుభవాన్ని మిగిల్చాడు. ఇంగ్లాండ్ ఓపెనర్ బెన్ డకెట్ ఇంకా ఐపీఎల్‌లో అడుగుపెట్టలేదు. ఈ ఏడాది మెగా వేలంలో తన పేరును రెండు కోట్ల బేస్ ధరకు పెట్టాడు. కానీ ఏ జట్టు అతన్ని కొనుగోలు చేయలేదు. ఇంగ్లాండ్ తరఫున మూడు ఫార్మాట్లలో ఆడిన డకెట్.. ఐపీఎల్ వేలంలో ఏ జట్టు తనను కొనుగోలు చేయకపోవడంతో నిరాశచెందాడు. దీంతో అతడు చాలా బాధపడ్డాడు. కానీ, డకెట్‌కి ఓ జట్టు అవకాశం ఇచ్చింది. జట్టులోకి రమ్మని ఆహ్వానించించి. కానీ.. ఇప్పుడు అతడు నిరాకరించాడు. డకెట్‌కు అవకాశం ఇచ్చిన జట్టిదే..ఇంగ్లాండ్ వైట్ బాల్ కెప్టెన్ హ్యారీ బ్రూక్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ (%ణజ%) రూ.6.50 కోట్లతో సొంతం చేసుకుంది. అంతర్జాతీయ క్రికెట్‌లో అతని బిజీ షెడ్యూల్ కారణంగా బ్రూక్ %ఙూూ%లో ఆడటానికి నిరాకరించాడు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ బెన్ డకెట్‌ను తమ జట్టులో చేరమని అభ్యర్థించింది. కానీ అతడు.. అందుకు నిరాకరించాడు. వేలంలో కొనలేదు.. ఇప్పుడు కావాలా అని అతడు వెనకడుగు వేశాడు. ఇప్పుడు ఈ బ్యాటరే మొదటి టెస్ట్ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ చేసి టీమిండియాకు పెద్ద బాధ మిగిల్చాడు. లీడ్స్‌లో సెంచరీ మోత.. 371 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో.. బెన్ డకెట్ అద్భుతమైన సెంచరీ సాధించి టీమిండియా నుంచి మ్యాచ్‌ను లాగేసుకున్నాడు. అతను 170 బంతుల్లో 21 ఫోర్లు, 1 సిక్స్ సహాయంతో 149 పరుగులు చేసి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. అతని అద్భుతమైన ప్రదర్శన ఆధారంగా, ఇంగ్లాండ్ మొదటి టెస్ట్ మ్యాచ్‌ను 5 వికెట్ల తేడాతో గెలుచుకుంది. బెన్ డకెట్ ఇప్పటివరకు 34 టెస్ట్ మ్యాచ్‌ల్లో 2621 పరుగులు చేశాడు. ఇందులో 6 సెంచరీలు ఉన్నాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..